క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌నాగారం: నగరంలోని గాయత్రినగర్‌లోని పద్మశాలి తర్ప40 నూతన కార్యవర్గంను సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నందాల సురేష్‌కుమార్, ఉపాధ్యక్షులుగా పెకుడ రాజు, మార గంగాధర్, కార్యదర్శిగా మిట్టపల్లి రాజు, సంయుక్త కార్యదర్శులుగా మచ్చ విశ్వప్రసాద్, చెలిమెల గణేష్, కోశాధికారిగా గొనే రాజేశ్వర్, ముఖ్య సలహాదారులుగా చిక్కెల స్వాత్మారాం, కార్యవర్గ సభ్యులుగా మంచె నరేశ్, బొల్లి నర్సింలు, బండ రాజేందర్, పుట్ట గణేష్, అల్లె చంద్రమోహన్, అయ్యవార్ ప్రభుదాస్, ఈసీ మెంబర్ తాళ్లరాము, దైవశెట్టి బట్టు పోమయ్య ఎన్నికయ్యారు.

కాంగ్రెస్‌తోనే రైతు సంక్షేమం సాధ్యం



నిజామాబాద్ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం సాధ్యం అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు అగ్గు భోజన్న స్పష్టం చేశారు. నగరంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసి నట్టేట ముంచిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీల్లో భాగంగా రైతు రుణమాఫీ, ఖరీఫ్ పంటకు రూ.500 బోనస్ ప్రకటించడం హర్షణీయమన్నారు. రైతులు అందరు కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉండాలని వివరించారు. మునుముందు అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నడుస్తుంది రైతు ప్రభుత్వం అని, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్నదాతలు ధనవంతులవుతారని అన్నారు. సన్నాలకు బోనస్ ఇవ్వడంతో సీఎం రేవంత్‌రెడ్డికి రూరల్, ఎమ్మెల్యే భూపతిరెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

గడుగు గంగాధర్‌కు సన్మానం



నిజామాబాద్ సిటీ: రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు, కాంగ్రెస్ నాయకుడు గడుగు గంగాధర్‌ను సోమవారం జిల్లాకేంద్రంలోని ఆయన నివాసంలో పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు గడుగును ఘనంగా సన్మానించారు. నాయకు లు అరవపల్లి పురుషోత్తంగుప్తా, వెంకట రాజబాబు, సుభాష్‌జాదవ్, గూపన్‌పల్లి చర్చి ఫాదర్, సభ్యులు బెన్ని,ప్రశాంత్,కమలాకర్, సుమ న్, యోహాను,ప్రభాకర్,బాలలక్ష్మి,బంటు వినోద,నీరడి అనుసూయ,మెట్టు క్రాంతి లున్నారు.

కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలి



నిజామాబాద్ సిటీ: వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం నూర్జహాన్ మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్యశాఖలో 2000 సంవత్సరం నుంచి కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలను రెగ్యులరైజేషన్ చేసి, వారికి కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. దశాబ్దాల తరబడి ఆందోళనలు, నిరవధిక సమ్మెలు చేసినా ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు. త్రిసభ్య కమిటీని ఏర్పాటుచేసి రాత పరీక్ష లేకుండా నేరుగా వారిని రెగ్యులర్ చేయాలన్నారు. సరీ్వసు వెయిటేజీకి 50 మార్కులు ఇవ్వాలన్నారు. నాయకులు శంకర్‌గౌడ్, ప్రమీల, పుష్ప, కవిత, సావిత్రి, సరోజ పాల్గొన్నారు.

ఆలయానికి వెండి హారతిపల్లెం వితరణ



నిజామాబాద్ రూరల్: నగరంలోని జెండా బాలాజీ ఆలయానికి సోమవారం ఖలీల్‌వాడిలోని శ్రీవిష్ణు ఆస్పత్రి నిర్వాహకులు బొద్దుల రాజేంద్రప్రసాద్-వనిత వారి కుమార్తె అవిశ రాజ్ జన్మదినం పురస్కరించుకొని స్వామివారికి 800 గ్రాముల వెండి హారతి పల్లెం అందజేశారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి వేణు, అర్చకులు నాగరాజాచారి, జూనియర్ అసిస్టెంట్ ప్రశాంత్‌కుమార్ తదితరులున్నారు.

శివాలయాల్లో 'కార్తీక' పూజలు




నీలకంఠేశ్వరాలయంలో ఆకాశదీపాన్ని వెలిగిస్తున్న ఆలయ ఈవో, పురోహితులు, భక్తులు



శంభులింగేశ్వరాలయంలో ఆకాశదీపాన్ని వెలిగిస్తున్న అర్చకులు, భక్తులు

నిజామాబాద్ రూరల్: కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా నగరంలోని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నగరంలోని నీలకంఠేశ్వర ఆలయం, శంభులింగేశ్వర ఆలయం, ఉమామహేశ్వర ఆలయం, లలితాదేవి ఆశ్రమాలయం, జన్మభూమి రోడ్డు వద్ద గల శివాలయం, కోటగల్లిలోని భక్తమార్కండేయ ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. ఈసందర్భంగా ఆలయాల్లో అభిషేకాలు, పూజలు, హోమాలు, దీపారాధన నిర్వహించారు. నగరంలోని నీలకంఠేశ్వరాలయంలో ఆకాశ దీపోత్సవం నిర్వహించారు. భక్తులకు అన్నదానం, అమ్మవారి చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శంభులింగేశ్వర ఆలయంలో అభిషేక పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీరాం రవీందర్ గుప్త, గాండ్ల లింగం, కిషోర్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.





నీలకంఠేశ్వరాలయంలో దీపారాధన నిర్వహిస్తున్న మహిళలు



దీపాలు వెలిగిస్తున్న మహిళలు



నీలకంఠేశ్వరాలయంలో భక్తుల సందడి

న్యాయవాదిపై దాడి సరికాదు



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ఖలీల్‌వాడి: నిజామాబాద్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది మహమ్మద్ ఖాసీమ్‌పై ఖాన్ బ్రదర్స్ భౌతిక దాడి చేయడం సరికాదని బార్ అసోసియేషన్ నాయకులు అన్నారు. నగరంలోని జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ హాల్‌లో సోమవారం వారు సమావేశం నిర్వహించారు. బార్ అధ్యక్షుడు జగన్ మోహన్‌గౌడ్ మాట్లాడుతూ.. న్యాయవాది ఖాసీమ్ కార్యాలయ స్థలాన్ని అమ్మివేయాలని లేదంటే చంపివేస్తామని బెదిరించి, ఆదివారం ఆయనపై అర్షద్ ఖాన్, ముజఫర్ ఖాన్, ముజాయిద్ ఖాన్ దాడి చేసి తీవ్రంగా గాయపర్చారన్నారు. వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని, రాష్ట్రంలో న్యాయవాద ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. న్యాయవాదులపై భౌతిక దాడులను ఎదుర్కోవడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం నూతన చట్టం తయారు చేస్తున్నదని తెలిపారు. అనంతరం న్యాయవాదులు జిల్లాకోర్టు ఆవరణ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఖాసీమ్‌ను పరామర్శించారు. నిజామాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రాజా వెంకటరెడ్డి కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. సీనియర్ న్యాయవాదులు ఎర్రం గణపతి, తుల గంగాధర్, పరుచూరి శ్రీధర్, బార్ ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి వసంత్‌రావు, కార్యదర్శి సురేష్, కోశాధికారి దీపక్, న్యాయవాదులు అపూర్వ, గంగోనే కవిత, మానిక్ రాజు, కృష్ణనంద్, నారాయణ, వెంకటేశ్వర్, మధుసుధన్‌రావు, హరిప్రసాద్, భాస్కర్, శ్యామ్‌బాబు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ శ్రేణులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్ మాట్లాడుతూ.. సన్నరకం వడ్లకు రూ.500ల బోనస్ రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ, క్షీరాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. హామీలను ఇవ్వటం కాదు నెరవేర్చడం కూడా కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అని పేర్కొన్నారు. మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలసాని శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, స్వామి, రాజ్ కుమార్, సాయన్న, గంగారాం, దత్తాద్రి, గోపాల్, నర్సాగౌడ్, సందీప్, రాహుల్, నర్సారెడ్డి, చిన్నారెడ్డి, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, రైతు సంఘాల నిరసనను జయప్రదం చేయాలి



నిజామాబాద్ సిటీ: జిల్లాకేంద్రంలో మంగళవారం నిర్వహించనున్న కార్మిక, రైతు సంఘాల నిరసనను జయప్రదం చేయాలని టీయూసీఐ నాయకులు కోరారు. జిల్లా కేంద్రంలోని కోటగల్లిలో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న మంగళవారం నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈమేరకు రాజీవ్ గాంధీ ఆడిటోరియం వద్ద సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ, నాయకులు నరేందర్, ముష్క సుధాకర్, మల్లేష్, సాయన్న, రవి, గంగాధర్ పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు పంపించాలి



ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

నిజామాబాద్ రూరల్: 317 జీవో వల్ల నష్టపోయిన ప్రతి ఒక్క ఉద్యోగ ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాకు పంపించాలని 317 జీవో బాధిత ఉద్యోగఉపాధ్యాయ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి గంగానర్సయ్య కోరారు. ఈమేరకు సోమవారం ఆయన నగరంలోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ఉపాధ్యాయులు రజాక్ పాషా,పండరి మహేశ్వర్,రాజు,నవీన్‌కుమార్, పద్మావతి, రాధాదేవి, ప్రశాంతి తదితరులు ఉన్నారు.

నియామకం



తెయూ(డిచ్‌పల్లి): అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జాతీయ కార్యవర్గ సభ్యులుగా తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు శివ నియమితులయ్యారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం గోరఖ్‌పూర్‌లో ఇటీవల జరిగిన జాతీయ మహాసభల్లో సభ్యులు శివను ఎన్నుకున్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని శివ ఒక ప్రకటనలో తెలిపారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

బోధన్: దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ. 6వేల పింఛన్ ఇవ్వాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ ఆఫీసు ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతిపత్రం అందించారు. దివ్యాంగుల ఫించన్ పెంపుదల, ఇతర డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 9న ఛలో హైదరాబాద్ కార్యక్రమం తలపెట్టామని ప్రతినిధులు తెలిపారు. వేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గైని రాములు, యేశాల గంగాధర్, షేక్ నజీర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సు కోసమే 'సంఘాలు'



కమ్మర్‌పల్లి: రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో ప్రయోజనం ఉంటుందని, రైతుల శ్రేయస్సు కోసమే మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసినట్లు ఐకేపీ జిల్లా ఫామ్ విభాగం డీపీఎం మారుతి అన్నారు. కమ్మర్‌పల్లిలో సోమవారం వారు మహిళా రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. బాల్కొండ నియోజకవర్గం పరిధిలో శ్రీరాంసాగర్ మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీని రిజిస్టర్ చేయడంతోపాటు, దానికి అనుబంధంగా అన్ని మండలాలలో మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు వంటి అవసరాలను స్థానికంగా తీర్చుకోవడానికి ఈ సంఘాలను వేదికగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఏవో రమ్యశ్రీ మాట్లాడుతూ, రైతులు వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలలో కూడా రాణించాలని సూచించారు. ఏపీఎం కుంట గంగాధర్ మాట్లాడుతూ, వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు చేపట్టే రైతులకు 35 శాతం సబ్సిడీతో రుణాలు ఇప్పిస్తామన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



బోధన్: మానవ హక్కుల వేదిక (హెచ్‌ఆర్‌ఎఫ్- హ్యూమన్ రైట్స్ ఫోరం) జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలో ఇటీవల జరిగిన జిల్లా మహాసభలో వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ,సీనియర్ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు పర్యవేక్షణలో ఎన్నిక జరిగిందని ఒక ప్రకటనలో వేదిక ప్రతినిధులు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా గడ్డం గంగులు (బోధన్) ఉపాధ్యక్షులుగా ఎండీ అహ్మద్ (బోధన్), తెయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ పిట్ల సరిత, ప్రధాన కార్యదర్శిగా గొంట్యాల రమేష్ (నిజామాబాద్), సహాయ కార్యదర్శులుగా అరుణరేఖ, జగన్ (ఆర్మూర్), కోశాధికారిగా ఆకుల సత్యనారాయణ (నిజామాబాద్), కార్యవర్గ సభ్యులుగా మీనా సహానీ (నిజామాబాద్), అరుణ్‌కుమార్ (బోధన్), మారుతి(బోధన్), శ్రీనివాస్ (బోధన్),అన్వేష్ (నిజామాబాద్), పోచన్న, రామాగౌడ్, కృష్ణ గోపాల్‌రావు, నరేందర్ ఎన్నికయ్యారు.

కాన్వొకేషన్ సర్టిఫికెట్లు అందించాలి



తెయూ వీసీ యాదగిరిరావుకు వినతిపత్రం అందజేస్తున్న డాక్టరేట్స్ అసోసియేషన్ ప్రతినిధులు

తెయూ (డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ స్నాతకోత్సవంలో వర్సిటీ ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు పీహెచ్‌డీ పూర్తిచేసిన వారందరికీ కాన్వొకేషన్ సర్టిఫికెట్లు అందజేయాలని డాక్టరేట్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం వారు తెయూ వీసీ యాదగిరిరావును కలిసి వినతిపత్రం అందజేశారు. 2023 వరకు పీహెచ్‌డీ పూర్తయిన వాళ్లకు మాత్రమే కాన్వొకేషన్ ఇస్తామని చెప్పడం తగదన్నారు. 2024 వరకు వారందరికీ మరోసారి వేదికపై గౌరవప్రదంగా సర్టిఫికెట్లు అందజేయాలని కోరారు. అందరికీ సర్టిఫికెట్లు ఇప్పించే అవకాశాన్ని పరిశీలిస్తామని వీసీ హామీ ఇచ్చారు. అసోసియేషన్ ప్రతినిధులు సరిత, సత్యం, రమేష్, సతీష్ తదితరులున్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి





నగరంలో నిరసన తెలుపుతున్న భీమ్ ఆర్మీ నాయకులు.. మాట్లాడుతున్న మాలమహానాడు నేతలు

నిజామాబాద్ నాగారం: జగిత్యాల్ జిల్లాలో అంబేడ్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు మదాలే అజయ్, జిల్లా కార్యదర్శి బత్తుల కిష్టయ్య, డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలోని ధర్నా చౌక్‌లో సోమవారం వారు ధర్నా నిర్వహించి, మాట్లాడారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలన్నారు. దుండగులపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ధర్నాలు, నిరసనలు చేస్తామని హెచ్చరించారు. నాయకులు వెంకటరమణ, విజయ సాలంకే, సక్కి ప్రభాకర్, సాయినాథ్, అనిల్, మారుతి, దీపక్, సచిన్, ధనుష్ పాల్గొన్నారు.

మాలమహానాడు ఆధ్వర్యంలో..

జగిత్యాల జిల్లాలో అంబేద్కర్ విగ్రహంను ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ గైని గంగారాం అన్నారు. నగరంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో సోమవారం వారు నిరసన తెలియజేశారు. జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్‌కుమార్, కార్యదర్శి సిద్ధం రాజేందర్, లక్ష్మణ్, జాఫర్ తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలల తనిఖీ



చీమన్‌పల్లి గురుకుల పాఠశాలలో వంట సామగ్రిని పరిశీలిస్తున్న తహసీల్దార్ రవీందర్‌రావు



సిరికొండ: మండలంలోని చీమన్‌పల్లిలోగల జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాలను సోమవారం తహసీల్దార్ రవీంధర్‌రావు తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం వండుతున్న వంట సామగ్రిని, బియ్యం, రికార్డులను పరిశీలించారు. భోజనానికి నాణ్యమైన సరుకులను వినియోగించాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే మండలంలోని సర్పల్లితండా వద్ద గల కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఎంఈవో పుసాల రాములు తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణను, విద్యార్థుల భోజనానికి వినియోగిస్తున్న బియ్యం, సరుకులను, కూరగాయలను పరిశీలించారు. పాఠశాలలో గదుల సమస్య, ఆర్వో ప్లాంటు, సోలార్ వాటర్ హీటర్ మరమ్మతుల గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని ఆయన తెలిపారు. పాఠశాల ప్రత్యేకాధికారి పర్వీన్‌బేగం, ఎమ్మార్సై గంగరాజం ఉన్నారు.

సర్పల్లితండాలో..

నేడు జాతీయ రాజ్యాంగ దినోత్సవం

నిజామాబాద్‌అర్బన్: కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ ఆఫీస్ నిజామాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవం నిర్వహించనున్నట్లు సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సీబీసీ నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస, పాటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,900	వెండి(కిలో)	94,500
22 క్యారెట్స్	73,725	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	28	40	గాజరుగడ్డ	50	70
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	30	50
జీరకాయ	30	50	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
బీర్నీసుకాయ	50	80	గోబిగడ్డ	30	60
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	40	60	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	50	70
మెంతికూర	50	70	చామగడ్డ	40	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	60	90			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మెకానిక్ రాకీ (తెలుగు)-10.30 10.20. దేవకినందన వాసుదేవ(తెలుగు)-1.30 7.30. లక్కీ భాస్కర్(తెలుగు)-4.30
స్క్రీన్-3	అమరన్ (తెలుగు) - 10.20. 7.30. 10.30. జిబ్రా (తెలుగు) - 1.30. మెకానిక్ రాకీ (తెలుగు) - 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అమరన్ (తెలుగు) - 12.00. 3.30. 7.00. 10.30
స్క్రీన్-2	మెకానిక్ రాకీ (తెలుగు) - 11.45. 3.00. 6.15. 9.30
స్క్రీన్-3	మందిర (తెలుగు) - 10.45. కనక మహాలక్ష్మి (తెలుగు) - 1.30. క (తెలుగు) - 4.00. జిబ్రా(తెలుగు)-7.15 10.40
స్క్రీన్-4	లక్కీ భాస్కర్ (తెలుగు) - 1.00. 7.05. దేవకి నందన వాసుదేవ (తెలుగు) - 4.15. 10.20
లలితామహల్	దేవకి నందన వాసుదేవ (తెలుగు)
దేవి	మెకానిక్ రాకీ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	కంగువ 3డీ (తెలుగు)